1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 344 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 344 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 13 December 2025 PAGES : 8 PRICE : 3/-




## రష్యా-ఉక్రెయిన్ తీరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయొచ్చు: ట్రంప్ హెచ్చరిక



గత నెలలోనే 25 వేల మంది మరణించారని ట్రంప్ ఆవేదన
ఇప్పటికైనా యుద్ధం, హత్యలు ఆగిపోవాలన్న ట్రంప్
మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవద్దని కోరుకుంటున్నానన్న ట్రంప్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 12)
రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం 'మూడవ ప్రపంచ యుద్ధం'గా పరిణామం -మిగతా 4లో

## రైతులకు అండగా నిలుస్తున్న టెక్కీ.. ఫోన్ చేసి అభినందించిన మంత్రి నాదెండ్ల




సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శంకరరావును అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్
రైతులకు అందిస్తున్న సేవలను ఫోన్‌లో కొనియాడిన మంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 12)
పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మరడాన శంకరరావును రాష్ట్ర -మిగతా 4లో

# నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం,డిసెంబర్ 12)



ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. "కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందుకెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

### జాప్యం లేకుండా అనుమతులు : మంత్రి లోకేశ్

కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం"అని లోకేశ్ అన్నారు.




# ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

హెలికాప్టర్ ద్వారా నిర్మాణ పనుల పురోగతి పరిశీలన
భోగాపురం ఎయిర్‌పోర్ట్, జాతీయ రహదారి పనులపై ఆరా
విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టులపై అధికారులతో చర్చ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 12)
ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన పలు ప్రాజెక్టుల నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించారు. శుక్రవారం ఆయన హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి, పనుల పురోగతిని గగనతలం నుంచి వీక్షించారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో ఈ పర్యటన సాగింది.

విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో నిర్మితమవుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, రాయ్‌పూర్-విశాఖ జాతీయ రహదారి, తీరప్రాంత రోడ్లు, పోర్టులు, ఐటీ కంపెనీల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచే ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా కనెక్టివిటీ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోతుందని, అభివృద్ధిలో కొత్త శకం ప్రారంభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, వారికి పలు సూచనలు చేసినట్లు సమాచారం.

# చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా.. వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 12)
చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా భారత ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేం దుకు ఇది కీలక అడుగు కానుంది. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడించింది. వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించడంతో పాటు కొన్ని పరిశీలన స్థాయుల్ని తొలగించారని అధికారులు వెల్లడించారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే నెపంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలోనే ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు. సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా అడుగు పడింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది. బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది. వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయని సదరు అధికారులు పేర్కొన్నారు.

# నిరాహార దీక్ష చేపట్టనున్న అన్నాహజారే

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 12)
మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టేబోయే నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని తెలిపారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో ఆందోళనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాకపోవడంతో తాను నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.



# విశాఖలో కాగ్నిజెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం,డిసెంబర్ 12)
విశాఖలో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాల యాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. రుషికొండ ఐటీ పార్కులోని హిల్-2పై మహతి ఫిన్‌టెక్ భవనంలో దీన్ని ఏర్పాటుచేశారు. వెయ్యి సీటింగ్ కెపాసిటీతో దీన్ని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు కాసేపట్లో శంకుస్థాపన చేయనున్నారు. 'కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాలను సంస్థకు కేటాయించాం. అందులో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఐటీ క్యాంపస్‌ను సంస్థ మూడు దశల్లో రూ.1,583 కోట్లతో నిర్మించనుంది. తద్వారా 8,000 మందికి ఉపాధి లభిస్తుంది. 2029 నాటికి మొదటిదశ పూర్తి చేయడం ద్వారా 3,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2033 నాటికి మూడు దశలను సంస్థ పూర్తి చేస్తుంది' అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.




# పవన్‌కల్యాణ్‌కు మంత్రుల కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 12)
ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న మంత్రులు వంగలపూడి అనిత, డీవీబీ స్వామి, అనగాని సత్యప్రసాద్, సవిత, నిమ్మల రామానాయుడు
గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పలువురు మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మంత్రివర్గ సమావేశానికి ముందు ఆయనను మంత్రులు పయ్యావుల కేశవ్, అనిత, నారాయణ, నాదెండ్ల మనోహర్, సవిత, డోలా బాల శ్రీవీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, రాంప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ కలిశారు. వైకాపా హయాంలో విధ్వంసమైన రహదారులతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని, ఆ రోడ్లు ఇప్పుడు బాగవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజల తరపున తాము కృతజ్ఞతలు చెబుతున్నామని వెల్లడించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అభివృద్ధే "ఉగ్ర" అజండా నా..!

**ఔనంటున్న అన్ని వర్గాల ప్రజలు**
**కనిగిరికి మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు రాక**
**అభివృద్ధిలో దూసుకుపోతున్న కనిగిరి**




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 12)

కనిగిరి అభివృద్ధే ఎమ్మెల్యే ఉగ్ర అజండా అనే చర్చ కనిగిరిలో సాగుతోంది...2009 నుండి 2014 వరకు మొదటి సారి కనిగిరి ఎమ్మెల్యే గా ఉగ్ర పని చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.850 కోట్ల నిధులు తెచ్చి కనిగిరిని అభివృద్ధి పరిచారు. బ్రిటీష్ కాలం నుండి హామీలకే పరిమితమైన పాలేటిపల్లి రిజర్వాయర్ తో పాటు పొగాకు బోర్డు, అలవలపాడు వద్ద బ్రిడ్జి నిర్మించి కనిగిరి ప్రజల మన్ననలు పొందారు. ఆ తర్వాత వచ్చిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించలేకపోయారు. ఆ తర్వాత వచ్చిన మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ హయాంలో కనిగిరిలో జరిగిన అభివృద్ధి బండి సున్నా అని వైసీపీ శ్రేణులే చర్చించుకోవడం గమనార్హం. బుర్రా రాజకీయాన్ని వ్యాపారం చేయడంతో వైసీపీ నేత జగన్ టిక్కెట్ కూడా ఇవ్వని పరిస్థితులు నెలకొన్నాయి. కనిగిరిలో పదేళ్ళలో అభివృద్ధి ఆగిపోవడంతో కనిగిరి ప్రాంతం ఎంతో వెనుకబడిపోయింది. ఎమ్మెల్యే గా పని చేసిన బుర్రా అప్పటి సిఎంను కలిసి ఫోటోలకే పరిమితమయ్యారనే విమర్శలు అప్పట్లో ఉన్నాయి. ట్రిపుల్ ఐటి కళాశాల తెస్తానని పేపర్ ప్రకటనలు గుప్పించారే గాని అడుగు ముందుకు వేయలేకపోయారు. 2024లో ఎమ్మెల్యే గా ఎన్నికైన ఉగ్ర నరసింహారెడ్డి వడివడిగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. గత వైసీపీ పాలనలో మంత్రులు సైతం కనిగిరికి వచ్చిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు. కానీ ఉగ్ర ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కూడా 18 నెలల కాలంలో రాష్ట్రంలో కనిగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్‌కేర్ సెంటర్ ఏర్పాటు చేసి రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే ఉగ్ర మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంశలు అందుకున్నారు. యువనేత నారా లోకేష్ ను కనిగిరికి తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రథమంగా బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తీసుకువచ్చి ఎంఎస్ఎంఈ పార్కుకు భూమిపూజ చేయించారు. హాస్టళ్ళ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించారు. అంతే గాక కొత్త హాస్టల్ భవనాలు కూడా మంజూరు చేయించారు. పదేళ్ళుగా మూలన పడ్డ గన్నవరం బ్రిడ్జిని పూర్తి చేయించారు. గత బుర్రా



పాలనలో బైపాస్ రోడ్డు కలగా మిగిలింది. ఎమ్మెల్యే ఉగ్ర అధికారంలోకి వచ్చిన వెనువెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగేలా చేసి ప్రారంభించారు. కూరగాయల మార్కెట్ ను నిర్మించారు. ఇరిగేషన్ చెరువుల ఆధునీకరణతో పాటు పామూరు, పీసీ పల్లి, అడ్డరోడ్డులలో సిసి రోడ్ల నిర్మాణం చేయించి రూపురేఖలు మార్చారు. కొత్తగా మురిగిమ్మి-గార్లపేట రోడ్డులో సబ్‌స్టేషన్‌లు మంజూరు చేయించారు. పదేళ్ళుగా దోబూచులాడుతున్న ట్రిపుల్ ఐటి కళాశాల భూమి పూజ కార్యక్రమానికి కనిగిరికి తానే వస్తానని యువనేత నారా లోకేష్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రకటించారు. అందులో భాగంగా నాలుగు మండలాలకు కేంద్ర బిందువుగా ఉండే బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటి కళాశాల శంకుస్థాపనకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో అభివృద్ధే అజండాగా ఉగ్ర పని చేస్తున్నారని అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కానీ టీడీపీ శ్రేణులు మాత్రం పార్టీ కార్యకర్తలను కూడా ఎక్కువగా కలిసేందుకు ఎమ్మెల్యే ఉగ్ర సమయం కేటాయించాలని కోరడం గమనార్హం.

---



# వెలిగొండతో వెలుగులు

**ప్రాజెక్ట్ 2026 కల్లా పూర్తి చేస్తాం**
**పనుల రోజువారి లక్ష్యాలు పెంచాం**
**సమీక్ష సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 12)



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమి పూజ చేసుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు 2026కి పూర్తి చేయాలని పట్టుదలతో పని చేస్తున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టన్నెల్ లో 18 కి. మీ లోపలి వరకు ఆయన ప్రయాణించి, క్లిష్టమైన లైనింగ్ పనులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పుడు జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ వరకు పూర్తి చేయడానికి మరో మూడు నుంచి నాలుగు వేల కోట్లు అవసరమవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఇన్ని పనులు ఉండగా ఈ ప్రాజెక్టు పూర్తయిపోయిందని, జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేయడం ఎంత విడ్డూరమో ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో దగా కి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు మోసం, దగా, జిల్లా రైతులకు తెలియాలనే రైతులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్లో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. 18నెలల కాలంలోనే టన్నెల్స్ లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్యను పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామని ఆయన అన్నారు. ఫీడర్ కెనాల్ లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 456 కోట్లతో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ డిసెంబర్ లోనే పనులు మొదలుపెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామన్నారు. తీగలేరు కెనాల్ కు సంబందించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టామన్నారు . మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు కొత్త లక్ష్యాలు నిర్దేశించి వేగంగా చూస్తున్నామన్నారు . కూటమి హయాంలో పనుల పురోగతి ఇలా ఉండగా వెలిగొండ ప్రాజెక్టు కు ఉత్తుత్తి ప్రారంభం చేసి, జాతికి అంకితం చేసిన జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోయాడన్నారు . ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు (తరువాయి 4లో...)

---

# ఇదెక్కడి న్యాయం.. ఇదేమి న్యాయం

**పొలం పై మాకున్న హక్కును పరిరక్షించాలి**
**డీఎస్పీకి వినతి పత్రం ఇచ్చి మక్కెన సుజాత**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 12)

పొలం యజమానినైన తనను పొలంలోకి వెళ్ల వద్దని ఆంక్షలు విధించడం, తహసీల్దార్ వద్ద తనను బైండోవర్ చేయించడం ఇదేమి న్యాయం, ఇదెక్కడి న్యాయం అంటూ మక్కెన సుజాత కనిగిరి డీఎస్పీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే మా గ్రామానికి చెందిన పచ్చవ వెంకటేశ్వర్లు, అతని కుమార్తె గుదే సునీతలు వారికి హక్కుగా సంక్రమించిన సర్వే నెంబర్ 34/ ఏలో 1.72 సెంట్లు విస్తీర్ణం భూమిని డాక్యుమెంట్ నెంబర్ 12396/2009 తేదీ 29. 9.2009న కనిగిరి కొత్తూరుకు చెందిన అచ్చాల ఆది నరసారెడ్డికి అమ్ముకున్నారు. కానీ తిరిగి అదే భూమిని తిరిగి వీరు ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఇది వీరి మొదటి నేరపూరిత చర్య అని తెలిపారు. మాకు హక్కు కలిగిన సర్వేనెంబర్ 34/ఏలో 1.28 సెంట్లు భూమిలో మేము పొగనాట్లు వేసుకోవడం జరిగింది. 15 రోజుల అనంతరం ఈ భూమిపై ఎటువంటి హక్కు లేని పచ్చవ వెంకటేశ్వర్లు గుదే సునీతలు 17.11.2025న ట్రాక్టర్‌తో మా పొగాకు పైరును దున్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇది వీరి రెండో నేరపూరిత చర్య అని తెలిపారు. దీని పై మేము 17.11.2025న స్థానిక కనిగిరి సిఐ, ఎస్ఐకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసామన్నారు. కానీ మాకు రసీదు ఇవ్వలేదన్నారు. పైగా సమస్య పై స్పందించలేదన్నారు. దీంతో 18.11.2025 న రిజిస్టర్ పోస్టు ద్వారా సిఐ, ఎస్ఐ, డిఎస్పీలకు వినతి పత్రాన్ని పంపడం జరిగింది. దాంతో పొలం దున్నిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కనిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ఆ తర్వాత మరుసటి రోజు ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ నుంచి తరలించుకు వెళ్లారు. మాకు జరిగిన అన్యాయం గురించి, నిందితుల పై చర్యల గురించి ఏమాత్రం డిపార్ట్మెంట్ వారు సమాధానం చెప్పలేదన్నారు.

దీంతో తిరిగి మరలా మేము 24.11.2025 న "మీ కోసం" గ్రీవెన్స్ లో ఒంగోలు ఎస్పీకి అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. 17.11.2025న మా పొలం నందలి పొగనాట్లను ధ్వంసం చేసిన అనంతరం పచ్చవ వెంకటేశ్వర్లు, గుదే సునేతల పై పోలీస్ చర్యకు ఎదురు చూస్తూనే ఉన్నాము తప్ప, మాకు హక్కుగా ఉన్న పొలంలోకి మేము ఈనాటికి ప్రవేశించలేదన్నారు. కానీ పచ్చవ వెంకటేశ్వర్లు, గుదే సునీతలు మేము సదరు పొలం సాగు చేస్తున్నట్లుగా పోలీసు డిపార్ట్మెంట్ వారికి తప్పుడు సమాచారం అందించడంతో, సదరు డిపార్ట్మెంట్ వారు మమ్మలను, తహసిల్దార్ దగ్గర బైండ్ఓవర్ చేయించారు. ఇదేం న్యాయం? ఇది ఎక్కడి న్యాయం? అని ఆమె ప్రశ్నించారు. సర్వే నెంబర్ 34/ఏ లో 1.72 సెంట్లు పొలాన్ని పచ్చవ వెంకటేశ్వర్లు అమ్ముకొని తిరిగి అదే పొలాన్ని ఆన్లైన్ చేయించుకున్నాడు. ఒకసారి తన పొలాన్ని అమ్ముకున్న తర్వాత ఇతనికి ఫిజికల్‌గా భూమి మీద హక్కు (తరువాయి 4లో...)

---

# పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు న్నాహాలు

**జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన**
**పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

ప్రకాశం జిల్లాలో పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు శుక్రవారం ఉదయం ఒంగోలు కొత్త మామిడిపాలెంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఇటీవల ఎంపికైన ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన 193 మంది స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లు ప్రకాశం జిల్లాకు కేటాయించబడ్డారు. వీరికి ఈ నెల 22 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. జిల్లా ఎస్పీ ట్రైనింగ్ సెంటర్‌లోని పరిసరాలు, (తరువాయి 4లో...)

---

# ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉంది



**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 12)

ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రభుత్వ సేవలు సంతృప్తి పై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ చెప్పారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందున అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రస్తుతం చెరుకుపల్లి మండలం గుడవల్లి గ్రామం రైతు సేవ కేంద్రంలో ధాన్యం సేకరణ జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యం కొనుగోలుపై ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో బాగా పనిచేసిన గ్రామ వ్యవసాయ సహాయకుడు, మండల వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల ఉప తహసిల్దార్, మండల తహసిల్దార్ లకు ప్రత్యేకంగా అవార్డు, సన్మానం చేస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 7,012 మంది రైతుల నుంచి 29, 416.44 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. నిజాంపట్నం మండలంలో 1,226 గోనె సంచులు మాత్రమే ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి ఆర్ఎస్ కె లో కనీసం ఐదు వేల గోనె సంచులు ఉంచాలని, ప్రతి కేంద్రానికి కనీసం ఐదు వాహనాలను అనుసంధానించాలన్నారు. ఇదే క్రమంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్ఎస్ కె లలో గోనె సంచులు, వాహనాలు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలుపై ట్రక్ షీట్ నిక్షిప్తం చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా చేపట్టాలన్నారు. క్రమశిక్షణతో పని చేసే (తరువాయి 4లో...)

# వెలిగొండతో వెలుగులు







గాడిలో పెట్టారని ఆయన సోదాహరణంగా చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి, పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అనుక్షణం మమ్మల్నిప్రోత్సహిస్తూ పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ముందు నిర్ణయించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. 2026 నాటికి వెలిగొండ పూర్తి చేసి నల్లమలసాగర్ ను కృష్ణాజలాలతో నింపుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ప్రాజెక్టు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉంది



వారే ఉండాలన్నారు. ఐవిఆర్ఎస్ పోర్టల్ నుంచి రైతులకు ఫోన్ కాల్స్ వస్తున్నందున అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పంపిణీలో అన్ని జిల్లాలకు ర్యాంకింగ్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా అన్నింటిలోనూ ప్రథమ స్థానంలో నిలవాలని ఆదేశించారు. పంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణ పక్కాగా జరగాలని, పారిశుధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యత డిప్యూటీ ఎంపీడీవోలదేనన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ పక్కాగా జరగాలన్నారు. నిత్యవసర సరుకులను పక్కదారి మళ్లించడం వంటి వాటికి పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజలలో సంతృప్తి స్థాయి మరింత పెరగాలని కలెక్టర్ చెప్పారు. ప్రయాణికులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ప్రవర్తన బాగుండాలన్నారు. ఇందు కొరకు ఆర్టీసీ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహణ బాగుండాలని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం సమర్థంగా నిర్వహించాలన్నారు. భూముల రిజిస్ట్రేషన్ కొరకు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. రిజిస్ట్రేషన్ శాఖలో సేవలన్ని డిజిటల్ సేవలు గా ప్రజల ముందుకు వచ్చాయని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంటరీ ప్రక్రియ సులభతరంగా మారిందన్నారు. అనధికారిక చెల్లింపులు, డబ్బుల వసూలు వంటి వాటిని ప్రభుత్వం అరికట్టేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అగ్నిమాపక సేవలు సులభతరం అయ్యాయని కలెక్టర్ తెలిపారు. అవినీతిని అరికట్టడానికి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాల జారి పై ఐవిఆర్ఎస్ లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభమవుతుందన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. మాజీ సైనికులకు నివాస స్థలాల పంపిణీ, పింఛన్ ప్రక్రియకు ధ్రువీకరణ పత్రాల జారీ, ఇంటి పన్ను రాయితీ వంటి పనులన్నిటిపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. రవాణా శాఖలో వాహనాల నమోదు, పన్నుల చెల్లింపులు, లైసెన్సుల జారీపై ప్రజల సంతృప్తి అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. సారథి పోర్టల్ లో సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. అటవీశాఖ ద్వారా పర్యాటకలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం, స్పందన తెలుసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేము రాజు, డీఎస్ఓ జమీర్ బాషా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, డిటిఓ పరందామరెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, సెర్ప్ డిపిఎం యు సుబ్బారావు, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, వీక్షణ సమావేశంలో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాలి మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

భారతీయ జనతా పార్టీ మద్దూర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాలి భవనం మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఒంగోలులోని అంబేద్కర్ భవనం నందు అటహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పెముల మోజేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం నందు జరిగిన జన్మదిన వేడుకల్లో మజ్దూర్ సంఘ్ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు నడుమ నాలి మధుసూదన్ యాదవ్ జన్మదిన కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఒంగోలు జిల్లా భారతీయ జనతా పార్టీ మద్దూర్ సంఘ్‌కు ఆయువు పట్టుగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమమైనా ఒంగోలు జిల్లా నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యకర్తలకు అండగా కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, యువ మోర్చా జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు న్నాహాలు



మౌలిక వసతులు, బ్యారక్‌లు, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ తదితర విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ , ఇతర శిక్షణా కార్యక్రమాలకు వినియోగించే ప్రదేశాల్లో మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు. మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత నిర్వహణ, శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు నిరవధికంగా, ప్రమాణాలకు తగ్గట్టు నిర్వహించేందుకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. తదుపరి భాగంగా జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు కలిసి ట్రైనింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు శిక్షణార్థులకు ఆహ్లాదకరమైన, శాంతిమయ వాతావరణం కల్పించేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డిటిసి ఇన్స్‌పెక్టర్ పాండు రంగారావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, సురేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విఆర్ఏ లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" ఇవ్వాలి

## ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 12)



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)ల ను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" వెంటనే ఇవ్వాలని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఖాతరు చేయకపోవడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఏ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడ నగరం మంగళగిరిలోని సిసిఎల్ఏ చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బద్వేలు తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్, సర్వీస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రాగే గురవయ్య అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్, డ్రైవర్, చైన్ మెన్, ప్రమోషన్‌లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 8 సంవత్సరాలుగా రూ.8లు కూడా వేతనంలో పెంపుదల లేదని కేవలం రూ.10,500లు వేతనంతో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16వ తేదీ మంగళగిరి లోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిట్టి నాగరాణి, మండల ప్రధాన కార్యదర్శి మేడేపల్లి రాజేష్ కుమార్, తంబకూరి ప్రియాంక, జెర్రిపోతు లావణ్య, దవనం పుల్లమ్మ, ఉబ్బరపు ఎల్లమ్మ, కలకట్ల చెన్నమ్మ, సగిలి సుభద్ర, మానం సావిత్రి, బత్తెన వెంకటరమణ, గూడూరు గుర్రప్ప, మద్దెల సుబ్బయ్య, గానుగపెంట సుబ్బరాయుడు, గానుగపెంట వెంకటసుబ్బయ్య, ఇమ్మడి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఇదెక్కడి న్యాయం.. ఇదేమి న్యాయం

లేదు కదా అని అన్నారు. కానీ 34/ఏ లో 1.28 సెంట్లు భూమికి హక్కుదారులం, సాగుదారులం అయిన మా పై కూడా అతని తప్పుడు ఫిర్యాదు మేరకు " మమ్ములను పొలంలోకి దిగవద్దని "బైండోవర్ చేయడం అన్యాయంగా మేము భావిస్తున్నామన్నారు. నేరస్తులను, బాధితులను ఒకే గాటన కట్టడం, మమ్మల్ని పొలంలోకి వెళ్ళకుండా ఆంక్షలు విధించడం ఏమి న్యాయం? పంట సంరక్షణ చేయకపోతే ఆ పంటను దక్కించుకునేది ఎలా? చివరికి నష్టపోయేది మేమే కదా అన్నారు. పచ్చవ వెంకటేశ్వర్లు గుదే సునీతలు సర్వే నెంబర్ 31 లో 2.36సెంట్లు భూమిని, సర్వే నెంబరు 45 లో 3.66 సెంట్లు భూమికి బదులు తమ భూమిని కూడా కలుపుకొని 8.82 సెంట్లు , కనిగిరి సర్వే నంబర్ 1000/1, 1000/2లో 3.18 కి బదులు 6.34 సెంట్లు, సర్వే నంబర్ 936 లో 2.62 సెంట్లకు బదులు 4.51 సెంట్లు అనగా మొత్తం నాలుగు సర్వే నెంబర్లలో తమకు హక్కుగా ఉన్న పొలం కంటే అదనంగా పొలాన్ని ఆన్లైన్ చేయించుకున్నారు. అలానే ఒకసారి తమకు హక్కుగా ఉన్న పొలాన్ని అమ్మిన తర్వాత డాక్యుమెంట్ నెంబర్ 12396/2009, డాక్యుమెంట్ నెంబర్ 1573/2023 ను తిరిగి మరల అదే పొలాన్ని అక్రమ ఆన్లైన్ చేయించుకున్నారు. వీరి తప్పుడు చర్యలను ప్రజల గమనిస్తారని తమకు హక్కుగా ఉన్న విస్తీర్ణం కంటే అదనపు విస్తీర్ణాన్ని ఆన్లైన్ చేయించుకుని, కనిగిరి సబ్ రిజిస్టర్ ఆఫీసులో కాకుండా బాపట్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఆదర్శ ప్రాజెక్టు వారికి భూమిని డాక్యుమెంట్ నెంబర్ 7278/2025 3.10.2025న రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. వీరు పదేపదే నేరం చేయడానికి అలవాటుపడ్డ మనుషులు అని వీరిది నేరపూరిత మనస్తత్వమని, గిల్లికజ్జాలు పెట్టుకోవడం, తగాదాకు సిద్ధం కావడం వీరి నైజమన్నారు. కావున వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాకు హక్కుగా ఉన్న పొలంలో పంట సస్య రక్షణ చర్యలకు అనుమతించాలని, తద్వారా మాకున్న హక్కును పరిరక్షించాలని మక్కెన సుజాత డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్‌కు వినతి పత్రం అందజేశారు.

మొదటిపేజీ తరువాయి

# రష్యా-ఉక్రెయిన్ తీరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయొచ్చు: ట్రంప్ హెచ్చరిక

చెందే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. వైట్ హౌస్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత నెలలోనే 25,000 మంది ప్రజలు, సైనికులు ఈ యుద్ధంలో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న రక్తపాతం పట్ల ఆయన తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధం, హత్యలు ఆగిపోవాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. లేదంటే మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందని అన్నారు. ఇదే విషయాన్ని ఇదివరకు కూడా తాను చెప్పానని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని, కానీ మూడవ ప్రపంచ యుద్ధం వస్తే అంతా ముగిసిపోతుందని అన్నారు. అందుకే అలా జరగకూడదని తాను కోరుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు.నాలుగు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతోందని, ఈ యుద్ధాన్ని ముగించడానికి అమెరికా ప్రాథమిక మధ్యవర్తిగా వ్యవహరిస్తోందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. మాస్కో, కీవ్ వైఖరుల పట్ల ట్రంప్ నిరాశగా ఉన్నారని, కేవలం సమావేశాలతోనే సరిపుచ్చడం ఆయనకు ఇష్టం లేదని ఆమె అన్నారు. సమావేశాల ద్వారా ఫలితం రాకపోవడం పట్ల ట్రంప్ అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ యుద్ధం విషయంలో ట్రంప్ రెండు దేశాల తీరుపై నిరాశగా ఉన్నారని లివిట్ వెల్లడించారు.

# రైతులకు అండగా నిలుస్తున్న టెక్కీ.. ఫోన్ చేసి అభినందించిన మంత్రి నాదెండ్ల


పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు. శంకరరావుకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడిన మంత్రి, ఆయన రైతులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న శంకరరావు, తన స్వగ్రామమైన వీరఘట్టం మండలం కడకెల్లలోని రైతులు పడుతున్న ఇబ్బందులను 2019లో గమనించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతు భరోసా కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను ఆయన అధ్యయనం చేశారు. సకాలంలో గోనె సంచులు దొరకకపోవడం, వాహనాలు రాకపోవడం, కొనుగోళ్లలో జాప్యం వంటి కారణాలతో రైతులు దళారులను ఆశ్రయిస్తూ నష్టపోవడాన్ని చూశారు.

ఈ క్రమంలో రైతులకు అండగా నిలవాలని నిర్ణయించుకున్న శంకరరావు, తన సొంత డబ్బులతో వారికి గోనె సంచులు అందించడం, ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నారు. అలాగే అవసరమైన రైతులకు సుమారు లక్ష రూపాయల వరకు వడ్డీ లేని పెట్టుబడి సాయం కూడా అందిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం డబ్బులు అందిన తర్వాత రైతులు ఆ మొత్తాన్ని తిరిగి శంకరరావుకు చెల్లిస్తున్నారు.రైతుల పట్ల శంకరరావు చూపిస్తున్న చొరవ, అందిస్తున్న సేవలను తెలుసుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయనను అభినందించారు. మంత్రి ప్రశంసకు శంకరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌కు పనిచేయాలి

## స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అతిథి ఉపన్యాసం చేస్తూ అనేక సమస్యలకు పరిష్కారము ఎన్ఎస్ఎస్ మార్గమని ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారానే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని, అలాగే సామాజిక రుగ్మతలను ఎన్ఎస్ఎస్ చైతన్యం చేస్తుందని బాల్యవివాహాలు నిరక్షరాస్యతా మత్తుపానియాలో నిషేధానికి గ్రామాలలో పట్నాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చైతన్యం చేస్తారని ఈ విధంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ చేసే సేవలు వెలకట్టలేనిదని మొక్కలు పెంపకం పారిశుద్ధ్యము మెడికల్ క్యాంపులు సామాజిక చైతన్య కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహిస్తారని దేశంలో 50 లక్షల పైగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవ చేస్తున్నారని, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దేశానికి ఎంతో సేవ చేస్తున్నారని వాళ్ళని అభినందించాలని పేర్కొన్నారు. మరొక విశిష్ట అతిథి రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ ఎన్ఎస్ఎస్ విధివిధానాలను పాటించాలని రెగ్యులర్, స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ఎన్ఎస్ఎస్ సేవా గొప్ప సేవ అని విద్యార్థులు కమ్యూనిటీ డెవలప్మెంట్ కోసం పాటుపడటం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ఫిలాసఫీని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశ సంక్షేమానికి దేశ సామరస్యం కోసం పాటుపడాలని పేర్కొన్నారు. మరొక ప్రత్యేక అతిథి జీ సోమశేఖర వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ వలన వాతావరణము సమతుల్యత కోల్పోతుందని ఆ దిశగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీర్లు ప్రజలను జాగృతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని ఎన్ఎస్ఎస్ కమ్యూనిటీలో వర్క్ చేస్తూ కమ్యూనిటీని చైతన్యం చేయాలని కమ్యూనిటీ అవసరాలను సమస్యలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గుర్తించి కమ్యూనిటీని ఇన్వాల్వ్ చేసి వాళ్ల సమస్యలను వాళ్లే గుర్తుంచుకొని ఆ సమస్యను వాళ్లే పరిష్కరించుకునే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పనిచేయాలన్నారు. అదేవిధంగా కమ్యూనిటీలో నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య దృక్పథాన్ని పెంపొందించాలని ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు సమాజ వికాసానికి స్ఫూర్తిని ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌కి ఉత్తమ అవార్డులను ఉపకులపతి, స్టేట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రోత్సహించిన అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన ఎన్ఎస్ఎస్ వాలంటరీ గ్లోరీ అలాగే వందన సమర్పణ పలికిన పి శివాని, రామ తులసి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఆరోగ్య పథకాలపై అవగాహన




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 12)
యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి రూప శ్రీ నేతృత్వంలో అవగాహన కార్యక్రమము, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య నిమిత్తం ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రజలకు అందిస్తున్న పథకాలపై వివరించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన టెలిమెడిసిన్ సంజీవని జాతీయ పౌష్టికాహార పథకం బాలలకు, కిషోర్ బాలికలకు అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగించారు. హాస్పటల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు వాటి చికిత్సలు ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్న డయాలసిస్ సేవలు, బాలింతలు గర్భవతులకు పిల్లలకు ఉచితంగా అందిస్తున్న ఆరోగ్య సేవలు మందులు గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, హాస్పిటల్ వైద్యులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)
మత్తు పదార్థాలు మనిషికి తాత్కాలికంగా ఉద్రేకపరిచి నేరాలు చేయటానికి ప్రేరేపిస్తాయని విద్యార్థిని, విద్యార్థులు వీటికి దూరంగా ఉండటం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. మత్తు పదార్థాలను ఏ రూపంలో వినియోగించిన శారీరకంగానూ, మానసికంగానూ, ఆర్థికంగానూ మనిషిని కృంగదీస్తాయన్నారు. తద్వారా అవసరాల కోసం నేరాలు చేయటానికి కూడా పూరికొల్పుతాయన్నారు. ఈ విషయం పట్ల సమాజంలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. యుక్త వయసులో ఉన్న విద్యార్థిని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు, కళాశాల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించి వారి యొక్క ప్రవర్తనను గమనించాలన్నారు. యుక్త వయసు రాకుండా వివాహాలు చేసుకోవడం వలన అనేక ఇబ్బందులు శారీరకంగా కలుగుతాయని బాల్య వివాహాలు ఎక్కువగా ప్రకాశం జిల్లాలోనే జరుగుతున్నాయని, ఈ విషయం పట్ల తల్లిదండ్రులకు మతపెద్దలకు సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వనైల్ జస్టిస్ బోర్డు లీగల్ అడ్వైజర్ రత్న ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక మరియు అధ్యాపకేత సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తి ఒంగోలు పట్టణంలోని పీర్ల మాన్యంలో గల పట్టణ వైద్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సిబ్బంది, పేషెంట్లకు ఆయుష్మాన్ భవ, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ముందుకు పోతుంది

**బెతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఎన్ ఉదయిని**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)
ప్రజా వైద్యులు డాక్టర్ మోటూరు టాన్యా జయంతి సందర్భంగా ఒంగోలులోని బెతూన్ నర్సింగ్ హోమ్ లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరం లో 130 మందికి పైగా మహిళలకు అనేక టెస్టులు, క్యాన్సర్ కు సంబంధించిన ప్యాప్స్ మియర్, మ్యాము, స్క్రీనింగ్ టెస్ట్ లు, వైద్య సలహాలు, వైద్య సేవలు అందించడం జరిగింది. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ టాన్య కుమార్తె డా" ఉదయిని డా" టాన్యా గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని అన్నారు. వంట పని, ఇంటి పని, ఉద్యోగ రాజకీయ సేవా కార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు వారికి అనారోగ్యంతో సాగితే కుటుంబానికి మొత్తం సమాజానికి ప్రమాదమని తెలిపారు. ఆరోగ్యం పట్ల వైద్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్త పట్ల మహిళలకు మరిన్ని అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు అనేక రకాల క్యాన్సర్ వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 13 సంవత్సరాలుగా డాక్టర్ టాన్యా జయంతి సందర్భంగా బెతూన్ నర్సింగ్ హోమ్ లో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన, కొన్ని స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తున్నామని తెలిపారు. దీనిని అందరు ఉపయోగించు కోవాలని కోరారు. ప్రముఖ యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ టి. పురుషోత్తమరావు మాట్లాడుతూ ప్రజా వైద్యరాలుగా డాక్టర్ టాన్యా అందించిన సేవలను కొనియాడారు. హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ వైద్యశాలకు చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రఘునందన్ ఈ శిబిరానికి హాజరైన వారికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, వివిధ రకాల క్యాన్సర్లు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ ప్రకాష్, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ కళ్యాణి పాల్గొని మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ డాక్టర్ టాన్యా ప్రజా వైద్యురాలుగానే గాక, ఐద్వా ప్రకాశం జిల్లా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ రంగారావు, టాన్యా స్థాపించిన బెతూన్ నర్సింగ్ హోమ్ నందు మూడు తరాలుగా జిల్లా ప్రజానీకానికి అత్యంత ఆధునిక వైద్యం అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్లు ఎస్‌కె నాగూర్ బి, యన్ మాలతి, జి ఆదిలక్ష్మి, బి రాజ్యలక్ష్మి, కే రాజేశ్వరి, బి పద్మ, అబ్బూరి బసవమ్మ, ఎ రమణమ్మ, యస్ డి అమీరున్నిస్సా, యస్ కె మస్తాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## యువతిని నమ్మించి గర్భవతిని చేసిన కేసులో నిందితుడుకి పదేళ్లు జైలు శిక్ష

షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)
పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి గర్భవతిని చేసిన కేసులోని నిందితుడు కొదముల రవికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.12,000 జరిమానా ఒంగోలు 2వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పందిరి లలిత విధించారు. హనుమంతునిపాడు మండలం లింగంగుంట గ్రామానికి చెందిన కొదముల రవి అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ళ ఓ యువతిని పెళ్ళి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించి గర్భవతిని చేశాడు. దీంతో 16.06.20218 న హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ నందు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అప్పటి పామూరు సిఐ మధుబాబు (కనిగిరి ఇన్‌ఛార్జి) దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి, రామేశ్వరరెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాధారాలతో నిందితుడుపై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో శుక్రవారం న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ లైజన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగుల అడ్డంకుల తొలగింపు పథకాలపై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా దివ్యాంగుల అడ్డంకులు తొలగించి, సార్వత్రిక ప్రాప్యత కల్పనకు ప్రవేశపెట్టిన సుగమ్య భారత్ అభియాన్ పథకం క్రింద లబ్ధిదారులు, నిధులు, ఆధునిక సాంకేతికలు, అవగాహనా కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయక మంత్రి, బి.యల్.వెర్మ సమాధానమిస్తూ దివ్యాంగులకున్న అన్ని అడ్డంకులు తొలగించి, సార్వత్రిక ప్రాప్యత కల్పన అనగా సులభంగా అన్ని చర్యలు చేసుకోనేదానికి సుగమ్య భారత్ అభియాన్ పథకాన్ని కేంద్రం 3-12-2015 తేదీన ప్రవేశపెట్టిందని, ఈ ప్రధక ప్రధాన లక్ష్యం అవరోదాలు లేని సమాజాన్ని సృష్టించడమని, దీని క్రింద దివ్యాంగుల కొరకు పాటశాలలు, వైద్యశాలలు - ప్రభుత్వ భవనాలు - కార్యాలయాలలో భౌతిక అవరోధాలు తొలగించడం, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు , బస్సులు - టాక్సీలు , రైళ్ళు మొదలగు వాటిలో రవాణా మార్గాలను అందుబాటులో వుంచడం, వెబ్‌సైట్లు, టివి కార్యక్రమాలు , ఇతర సమాచార వనరులను ఏర్పాటుచేయబడుచున్నాయని తెలిపారు. ఆయా కార్యక్రమాలను బట్టి రాష్ట్రాల కోరికపై ఆర్థిక సహాయం ఇవ్వబడునని తెలిపారు. ఈ పథకాన్ని అమలుచేయు ప్రధాన సంస్థ, కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ దివ్యాంగులకు అవసరమైన నాణ్యమైన, ఆధునిక సహాయక పరికరాలను సరఫరా చేస్తుందని, కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. డిపార్టుమెంట్లు "అవగాహన కల్పన , ప్రచార పథకం" క్రింద జాతీయ- ప్రభుత్వ- విద్యా సంస్థలు, ప్రాంతీయ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలను నిర్విహిస్తాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.


## ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శిగా చీమకుర్తికి చెందిన జి దేవరాజు ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 12)
కనిగిరిలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభహాలో ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ జరిగింది. అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శిగా చీమకుర్తి కి చెందిన జి దేవరాజును మరోసారి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ చీమకుర్తి మండల పరిధి లో విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చిన వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, అంతే కాకుండా చీమకుర్తి లోని ప్రజలకు ఏ సమయంలోనైనా రక్తం అవసరమైతే భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తధాన కార్యక్రమాలు తెలిపారు. ఇప్పటికే క్లబ్ ధ్వారా జిల్లా వ్యాప్తంగా 500ల సభ్యులతో రక్తదానాలు చేయించామని, అత్యవసర పరిస్థితులలో సంప్రదించవలెనని తెలిపారు.

## రైతుల అంగీకారంతో నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు

### రైతులకు రావలసిన నష్టపరిహారాన్ని వీలైనంత త్వరలో అందేలా చూస్తాం
### మండల తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య








**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 12)**

మండలంలోని నిప్పట్లపాడు గ్రామంలో ఉప్పలపాడు నుండి తాళ్లూరు వెళ్లే విద్యుత్ హైటెన్షన్ వైర్ల టవర్ నిర్మాణము చేయు విషయంలో గ్రామంలోని రైతులతో చర్చించి, విద్యుత్ లైన్ల నిమిత్తము సేకరించిన భూమికి సంబంధించి ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం విషయమై రైతులతో మాట్లాడి చట్టపరమైన సమస్యలు లేకుండా వారికి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం విషయమై చర్చించి రైతుల అంగీకారం మేరకు సదరు రైతుల భూమిలో విద్యుత్ హైటెన్షన్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, రెవిన్యూ సిబ్బంది, మండల విద్యుత్‌శాఖ అధికారులు, చీమకుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి ప్రసాద్, వి అజయ్ బాబు, పోలీసు సిబ్బంది, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన అధికారులు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 12)**

మార్కాపురం మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అధికారులు సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందజేయు మధ్యాహ్న భోజన పథకమును, మంచినీటి సరఫరాను పాఠశాల పారిశుద్ధ్యమును పరిశీలించారు. విద్యార్థులకు అందజేయు మధ్యాహ్నం ను మెనూ ప్రకారము అందజేయాలని, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చూడాలని, క్లోరినేషన్ చేసిన మంచి నీటిని వాడాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయడమైనది. అదేవిధంగా సచివాలయంను సందర్శించి సచివాలయ సిబ్బంది సమయం పాలన పాటించాలని వివిధ పనులతో సచివాలయమునకు వచ్చు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ ఏ. బాల చెన్నయ్య తెలియ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ ఎంపీడీవో గరీబ్ కాజా , పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో పేషంట్ల మౌలిక సదుపాయాలకు పనులు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)**

జిజిహెచ్ ఒంగోలులో పేషంట్ల మౌలిక సదుపాయాలు, ఇతర అవసరాలను గుర్తించి 5నుంచి పది కోట్ల రూపాయల విలువైన పనులు త్వరలో ప్రారంభిస్తామని, శానిటేషన్ మెరుగు పడాల్సిన అవసరాన్ని గుర్తించామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. జి జి హెచ్ లో పేషంట్ల కు అందుతున్న మౌలిక వసతులు, పారిశుధ్య పరిస్థితుల స్వయంగా పరిశీలించారు. జి జి హెచ్ లో డ్రైన్, మరియు ఇతర సౌకర్యాలను ప్రాంగణం మొత్తం తిరిగి పరిశీలించారు. డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను వారంలో తొలగించాలని, పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పడాలని, లేదంటే ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటాం అన్నారు. జి జి హెచ్ లో పరిస్థితుల పై అధ్యయనం చేసేందుకు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా వైద్య అధికారి, ఏపీఎంఎస్ ఐడిసీ మెడికల్ సూపరెంటెండెంట్ ల తో కమిటీ వేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక అంశాలను పరిశీలించేందుకు జి జి హెచ్ కు వచ్చామన్నారు. పేషంట్లు, వారి సహాయకులు సేద తీరేందుకు షెడ్డులు నిర్మించాల్సిన అవసరం ఉందన్న కలెక్టర్ పలు ప్రాంతాలను పరిశీలించారు. పాత కోవిద్ షెడ్ తో పాటు, ఎమర్జెన్సీ సమీపంలోనూ, మరియు నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ సమీపంలో విశ్రాంతి షెడ్డుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఏపీఎంఎస్ ఐడీసీ అధికారులను ఆదేశించారు. అదే విధంగా మార్చురీ వద్ద వేచి వుండే వారి కోసం కూడా షెడ్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, అన్ని షాప్స్ ఒకే చోట వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపయోగంగా వున్న ప్రదేశాలను గుర్తించి షాప్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్పేస్ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, పార్కింగ్, గ్రీనరీ, ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వీటి సమగ్ర ప్రణాళిక కోసం కన్సల్టెన్సీ సేవలు వినియోగించుకుంటామన్నారు. జిల్లా జిజిహెచ్‌లో మంచి వైద్య సేవలు అందుతున్నందున అధికంగా పేషంట్లు వస్తున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఓపి కౌంటర్లు అన్ని ఒకే చోట ఉంటే బాగుంటుంది అన్న అభిప్రాయం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులు అని నిర్లిప్తత రాకుండా కార్పొరేట్ తరహా సేవలు అందించాలని, ఆ మేరకు డిజైన్ ఉండాలన్నారు. డంప్ తరలింపు విషయం లో కార్పొరేషన్ మరియు ఏజెన్సీ మధ్య సమన్వయము ఉండాలని, ఈ మేరకు సూపరెంటెండెంట్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు, జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ , ఏపీఎంసీడీసీ ఈఈ నిర్మల్ కుమార్, డాక్టర్ మాధవీలత, ఎ.డి అనిల్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రభాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, కార్పొరేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 12)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రైతు సేవ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పై అవగాహన సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. హాజీపురం రైతు సేవ కేంద్రం నందు జరిగిన ఈ సమావేశంలో తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ మండలంలో వరి సాగుచేసిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొనుటకు హాజీపురం రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర ప్రకారం ఒక క్వింటా గ్రేడ్- ఏ రకం వరి ధాన్యాన్ని రూ. 2,389కు సాధారణ రకం రూ.2,369కు ఈ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవచ్చని తహసిల్దార్ తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ముప్పాలపాడు సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ఈ కొనుగోలు కేంద్రాలలో పంటను మద్దతు ధరకు విక్రయించుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కొనుగోలు సమయంలో పాటించవలసిన నాణ్యత ప్రమాణాలను వివరించిన మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ఖరీఫ్ లో వరి పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. వరి ధాన్యాన్ని అమ్ముకోదలచిన రైతులు, తమ ధాన్యం శాంపిల్ ను తెచ్చుకున్నట్లయితే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం 17 కంటే తక్కువగా ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేయబడును అని సొసైటీ సీఈఓ కార్తీక్ రెడ్డి తెలిపారు. నందనవనం రైతు సేవ కేంద్రం నందు, ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపు, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం తో పాటు ఇప్పుడు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది అన్నారు. పలు రైతు సేవా కేంద్రాలలో సిబ్బంది నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలలో గాయం రామిరెడ్డి, గాయం సుబ్బయ్య, కాసు రమణారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, ఆకుపటి వెంకటరావు, కావేటి వెంకటనారాయణ, కాటేపల్లి చిన్న ఆవులయ్య, గుమ్మ కొండయ్య, నాగూర్ కోటయ్య, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పగడాల శ్రీనివాస్‌రెడ్డి, పలువురు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# సర్వేరెడ్డిపాలెంలో ఎన్ఎస్ఎస్ మెగా క్యాంప్

### వంద మొక్కలు నాటిన క్విస్ విద్యార్థులు
### డాక్టర్ ఎన్ఎస్ కల్యాణ్ చక్రవర్తి ట్రస్ట్ సహకారంతో నిర్వహణ
### స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహణ, యోగ సాధన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2, డాక్టర్ ఎన్ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ సహకారంతో సర్వేరెడ్డి పాలెంలో మెగా క్యాంప్ నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రారంభమైన ఈ క్యాంప్ వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. వారం రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు గ్రామంలో సర్వే నిర్వహించి, వివిధ విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రెండో రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తెలుసుకుని వారికి పుస్తకాలు, రాసుకునే అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. మూడో రోజు బుధవారం గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. శుక్రవారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి, స్కూల్ విద్యార్థులకు యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, పీవో వేణుగోపాల్, సర్వేరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఎం శ్రీను, సచివాలం డిజిటల్ అసిస్టెంట్ సుధీర్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉజ్వల, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల మహాధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టరేట్ దగ్గర శుక్రవారం అంగన్వాడీలు మహా ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లాలోని 13 ప్రాజెక్ట్ నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ధర్నా లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బరావమ్మ పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 42 రోజుల చారిత్రక సమ్మెలో ముఖ్యమంత్రి గారితో సహా మా సమ్మెలో పాల్గొని మీరు చేసేది న్యాయమైనదే మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అంగన్వాడీలకు వేతనం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. వివిధ రకాల వ్యాపల తోటి పని భారాన్ని పెంచారు మినీ లకు మెయిన్ చేస్తూ జీవో ఇచ్చిన ఇంకా వేతనాలు మినీ వేతనాలు వేస్తున్నారు. వెంటనే మెయిన్ వాళ్ళకి వేసినట్లుగా వేతనాలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం జీవో సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 1972 ఆక్ట్ ప్రకారం ఇవ్వాలని రిటైర్మెంట్ అయిన వారికి అందరికీ చేయాలని కోరారు లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు నిధులు పెంచి ఐసిడిఎస్‌ను సార్వజనం చేయాలని ఫేస్యాకుల పేరుతోటి లబ్ధిదారులను కురిస్తూ వారికి సక్రమమైన ఫీలింగ్ ఇవ్వడం లేదని ఫీడింగ్ సరిపోయినంత ఇవ్వాలని ఆన్లైన్ ఆంక్షలు తొలగించాలని కోరారు. దేశంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలు సరైన ఆహారం అందక సంవత్సరానికి 8.8 లక్షల మంది చనిపోతా ఉన్నారు. 65 శాతం మంది మహిళలు రక్తహీనత తోటి బాధపడతా ఉన్నారు. 15% మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. 27.7% మంది సరైన ఎదగలను లేకుండా ఉన్నారు ఇన్ని రుగ్మతలతోటి ప్రజానీకం ఉంటే ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు నిధులు పెంచకుండా ఉన్న నిధులు కోతలు విధిస్తూ లబ్ధిదారులను అంగన్వాడీలను ఇబ్బంది పెడతా ఉన్నారు. కావున ఐసిడిఎస్ కి నిధులు పెంచాలని నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ ఇవ్వాలని అలాగే మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా పిడి జిల్లాకు వచ్చే ఆరు మాసాలు అయ్యి ఇంతవరకు యూనియన్ ప్రతినిధుల్ని జాయింట్ మీటింగ్ వేయడం గాని, వారు ఇచ్చే అర్జీలు తీసుకోవడం గాని, వారితోటి చర్చించటం గాని, సమస్యలు వినడం గాని, ఇంతవరకు జరగలేదన్నారు. ఒక నియంతలాగ వ్యవహరిస్తా ఉన్నారన్నారు. యూనియన్ నాయకుల వాళ్ల సెంటర్లోకి వెళ్ళడం ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం వల్ల రిజిస్టర్స్ ఎత్తుకొని రావడం లెక్క లేకుండా మాట్లాడటం తిట్టడం జరుగుతుందన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇలా నియంతల వ్యవహరించే అంగన్వాడీలను భయాందోళనకు గురి చేసేటువంటి పీడీ తమకు అవసరం లేదన్నారు. తక్షణమే ఈమెను జిల్లా నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జాయిన్ మీటింగ్ వేసి జిల్లాలో ఉన్నటువంటి సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. బేస్తవారిపేట ప్రాజెక్టులో ఆయా టీచర్‌కి కోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అర్హత ఉన్న హెల్పర్స్ కి సరైన గైడ్లైన్స్ ప్రభుత్వం వెంటనే రూపొందించి వారికి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. వెంటనే ఫైల్స్ నెట్వర్క్ ఫోన్స్ ఇవ్వాలని అంగన్వాడీల పై వేధింపులు ఆపాలని, గుజరాత్ రాష్ట్రంలో లాగా అంగన్వాడీలను టీచర్లను మూడో తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో వర్కర్లను అవమానిస్తూ ఇబ్బంది పెడుతూ సమస్యలు పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు అధికారులతోటి డబ్బులు వసూలు చేయిస్తూ, ఇబ్బంది పెడుతున్నటువంటి జిల్లా అధికారి పిడి ని తక్షణమే బదిలీ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కల్పనా మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు కనీస వేతనాలు గ్రాట్యూటీ సంక్షేమ పథకాలు ఇవన్నీ తక్షణమే ప్రభుత్వం చర్చలకు పిలిచి అమలు చేయాలన్నారు. వారి డిమాండ్స్ పరిష్కారంకు శ్రామిక మహిళలంతా ఉంటామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్తా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలని, అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని, పరిష్కరించే వరకు సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. న్యాయ, ధర్మబద్ధమైన కోరికలే కోరుతున్నారని తెలిపారు. అందరికీ పౌష్టికాహారం లేకుండా చూసే అంగన్వాడీలకు కనీస ఆహారం కూడా లేకుండా చేస్తా ఉందన్నారు. ప్రభుత్వం వారికి వెంటనే వేతనాలు పెంచాలని, వాళ్ళను చర్చలకు పిలిచ్చి వాళ్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. పరిష్కరించే వరకు అనే అంగన్వాడీ యూనియన్ ప్రతినిధుల్ని రిప్రజెంటేషన్ తీసుకోకుండా ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడేటువంటి పీడీని వెంటనే బదిలీ చేయాలని ,అంగన్వాడీల సమస్యలు జిల్లాలో జాయింట్ మీటింగ్ వేసి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడీలకు టిఏలు ఇవ్వాలని, యూనిఫామ్ నాణ్యమైన ఇవ్వాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రాజెక్ట్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ధనలక్ష్మి, కెవి సుబ్బమ్మ, పోలమ్మ, ఆదిలక్ష్మి, శేషమ్మ, సంక్రాంతి కుమారి, మల్లేశ్వరి, మున్నా, శోభ, ఎల్లమ్మ, తిరుపతమ్మ, సిఐటియు జిల్లా నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, మాలకొండయ్య, పంక సుబ్బారావు, రాము, మహేష్, హాజరయ్యారు. అల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పివి శేషయ్య, ఆర్టీసీ నుంచి పి శ్రీనివాసరావు మద్దతు తెలియజేశారు.





# టీడీపీ మాజీ దళిత ఎంపీపీ వివరం గోవిందు పై దాడి చేసిన టీడీపీ నాయకుడు చౌదరిని అరెస్టు చెయ్యాలి

## టీడీపీలో దళిత నాయకుల భూములకే రక్షణ లేదు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

సంతనూతలపాడు మాజీ ఎంపీపీ, టిడిపి ఎస్సీ నాయకుడు వివరం గోవిందుపై దాడి చేసిన టిడిపి నాయకుడు ఈదర విష్ణువర్ధన్ చౌదరిని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి రిమ్స్ లో చికిత్స పొందుతున్న గోవిందును శనివారం నీలం నాగేంద్రరావు పరామర్శించారు. దాడి నేపథ్యం గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వివరం గోవిందు తండ్రి వెంకయ్య, వెంకయ్య తమ్ముడు చిన్న వెంకయ్య లు 1976 లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నందుకు, ప్రభుత్వం 1980లో 78 సెంట్ల భూమి మంజూరు చేసిందన్నారు. 55 సంవత్సరాలుగా వివరం గోవిందు కుటుంబ సభ్యులు ఈ పొలాన్ని సాగు చేసుకుంటున్నారని, సాగు అనుభవంతో పాటు, రెవిన్యూ రికార్డులు, పట్టాదారు పాసు పుస్తకాలు అన్నీ వివరం కుటుంబానికి ఉన్నాయన్నారు. 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో, పేరమెట్ట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఈదర విష్ణువర్ధన్ చౌదరి కన్ను ఈ భూములపై పడిందన్నారు. గడిచిన సంవత్సర కాలంగా, ఈ భూమి తన పూర్వీకులదని, సంతనూతలపాడు తహసిల్దార్ వద్ద ఒంగోలు ఆర్డీఓ వద్ద పిటిషన్ల మీద పిటిషన్లు పెట్టాడన్నారు. సాగు అనుభవంతో పాటు, రికార్డు దాఖలా అన్ని హక్కులు గోవిందు కుటుంబానికి ఉండడంతో, రెవెన్యూ అధికారులు ఈ భూమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో భాగంగానే వివరం గోవిందు నాన్నకు, చిన్నాన్నకు మంజూరు చేయబడిందని నిర్ధారించారు. దీంతో కక్ష పెంచుకున్న ఈదర విష్ణువర్ధన్ చౌదరి ఈరోజు పేర్నమెట్ట శివారులోని తన చేలో ఉన్న గోవిందుతో వాగ్వివాదం పెట్టుకుని, 100 కు డయల్ చేసి పోలీసుల్ని చేను దగ్గరికి పిలిచాడన్నారు. చేను దగ్గరికి వచ్చిన పోలీసుల సమక్షంలోనే విచక్షణారహితంగా వివరం గోవిందుపై చౌదరి దాడి చేశాడన్నారు. మాల నా కొడుకులకు పొలాలెందుకురా అని తిట్టి అవమానించాడన్నారు. వివరం గోవిందు తెలుగుదేశం పార్టీలో సీనియర్ ఎస్సీ నాయకుడని, గోవిందు భూమికే కూటమి ప్రభుత్వంలో దిక్కులేదని, గోవిందు మాల కులస్తుడు కాబట్టే, చౌదరి పట్టపగలు పోలీసును కాపలా పెట్టుకొని మరీ దాడి చేసి అవమానించాడన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వివరం గోవిందుపై జరిగిన దాడిని సీరియస్ గా తీసుకొని, నిందితుడు ఈదర విష్ణువర్ధన్ చౌదరిని తక్షణమే అరెస్టు చేయించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. వివరం గోవిందును పరామర్శించిన వారిలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం, లాయర్ సుజన్ రాజ్ తదితరులు ఉన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం బాలాజీ గ్రూప్ యం డి కెవి సుబ్బారావు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 12)

వాసవి క్లబ్ బెస్ట్ ట్రెజరర్ గా అవార్డు పొందిన బైసాని సుమంత్ కు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు. సుమంత్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం అన్న క్యాంటీన్ ఎదురుగా వాసవి మెడికల్స్ దగ్గర పలువురు పేద ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంగం మాజీ అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, ఆర్యవైశ్య మహిళా మండలి సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మితో పాటు పలువురు కమిటీ సభ్యుల చేతుల మీదుగా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు, ముందుగా పలువురు వాసవి వనిత క్లబ్ సభ్యులు బైసాని సుమంత్ కు శాలువా కప్పి ప్రత్యేక వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, వాసవి క్లబ్లో సంవత్సరం కాలం నుండి నిరంతరాయంగా సేవలు అందించిన బైసాని సుమంత్ పుట్టినరోజు పలువురికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు, అన్ని దానాల్లే కల అన్నదానం చాలా మహాదానం అన్నారు, ఆదరణ కోల్పోయిన నిరుపేదలకు ఒకపూట అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు, ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆశీస్సులతో ఉన్నత స్థాయికి వారు చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో కొండపల్లి సుభాష్, భార్గవ్, చాటకొండు వెంకటసుబ్బయ్య, బచ్చు వెంకట సందీప్, చింతకుంట రవి, తో పాటు పలువురు వారు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 12)

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 45 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## పత్తి కొనుగోలుకు రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి


**జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 12)

పత్తి పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి సిఎం యాప్‌లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి పంట సేకరణకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. జిల్లాలోని పత్తి రైతులు గుంటూరు లేదా పల్నాడు జిల్లాలలో తమ పత్తి పంటను అమ్ముకోవచ్చన్నారు. ఇందుకోసం రైతులు ముందస్తుగా సి ఎం యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. పది మండలాలలో పత్తి పంట సాగులో ఉందన్నారు. పత్తి అమ్ముకోదలిచిన రైతులు ముందుగా సీఎం యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తదుపరి కపాస్ కిసాన్ యాప్ లో తమకు ఇష్టమైన పత్తి కొనుగోలు కేంద్రం, ఏ తేదీలో సంబంధిత కేంద్రానికి తమ పత్తిని తీసుకువెళ్లాలో రైతులు ఎంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## విద్యార్థుల కొరకు బస్సు సౌకర్యం కల్పించండి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 12)

విద్యార్థులు బస్సు సౌకర్యం కోసం డిపో మేనేజర్ నాగేశ్వరరావుకి వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ వినతి పత్రం అందజేశారు. వినుకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు తలార్లపల్లి పంచాయితీ నాయకులు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. వినుకొండ నుండి జంగాలపల్లి మదమంచి పాడు దేవస్థానం, కొత్త త్రిపురాపురం, పాత త్రిపురాపురం, గొల్లపాలెం, తలార్లపల్లి, దాట్లవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా నూజెండ్ల వరకు కొత్త బస్సు సర్వీసును తక్షణమే ప్రారంభించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థిని విద్యార్థులు రోజువారీ ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వారు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. నాయకుల వినతిని పరిశీలించిన డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే బస్సు సర్వీసును ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట కోటిరెడ్డి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం, ఆళ్ల గురువారెడ్డి, మద్దిరెడ్డి కేశవరెడ్డి, మాదాల యలమంద, తదితరులు పాల్గొన్నారు.

## 2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, డిసెంబర్ 12)

మార్కాపురం నూతన జిల్లా ప్రకటించిన సందర్భంగా మార్కాపురం యూత్ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు శనివారం ఉదయం 2కే రన్ తలపెట్టారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను శుక్రవారం పెద్ద దోర్నాల పట్టణంలోని వెలుగొండ ప్రాజెక్టు గెస్ట్‌హౌస్ వద్ద రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదించండి చంద్రన్న మార్కాపురం జిల్లాలో అభివృద్ధి చేసి చూపిస్తాం

**మార్కాపురం కందుల నారాయణరెడ్డి**











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 12)

చంద్రన్న మార్కాపురం జిల్లా ఏర్పాటు ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా ప్రకటించడం పట్ల ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 14 వ వార్డులో సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోసుకుందని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీయడం తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం డివిజన్‌ను తమ ప్రభుత్వం ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్ కోసం పాదయాత్ర ద్వారా సాధించాన్నారు. ఐదేళ్ల వైకాపాలనలో వెలుగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి పచ్చి మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్ రాకపోతే ఈ ప్రాంతం ఎండమావిగా మారుతుందని అలుపెరగని పోరాటం చేసి ఆనాటి ప్రభుత్వం ద్వారా సాధించానన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా మార్కాపురం జిల్లా సస్యశ్యామలం కానుందిఅన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తున్నన్నారు. ఈ ప్రాంతం వెనుకబడిందని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుంది అన్నారు. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు లక్ష యాభై వేలు పలికిన ఇందిరమ్మ ఇల్లు నేడు 10 లక్షలు పలుకుతుందని, ఆ కాలనీ అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. పేదల కోసం అహర్నిశలు శ్రమించే తనను ఆశీర్వదించాలని కోరారు. ఆస్తులు కూడా పెట్టుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు మాత్రమే తాను రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో చంద్రన్న మార్కాపురం జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారానే ఈ రోజు భూములకు విపరీతమైన ధరలు వచ్చాయన్నారు. ఇది కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమైంది కాదా అని ప్రశ్నించారు. పేదల జీవితాలకు వెలుగు నింపడమే తమ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తామన్నారు. నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలన్న సంకల్పంతో జిల్లా వైద్యశాలను తీసుకురావడం జరిగిందన్నారు. పేదల కోసం తపించే తనకు పేదల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ఏర్పాటు ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రావడం జరుగుతుందని ప్రజా పాలన కూడా మీ ముందుకు వస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దళిత యువతులు నళిని, మాధురి కేసుల్లో నిందితులను అరెస్టు చేయాలి

**బలవన్మరణం, స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనలపై ఆర్డీఓతో విచారణ జరిపించాలి**

**జిల్లా కలెక్టర్ రాజా బాబును డిమాండ్ చేసిన దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు**






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

ఒంగోలు జిల్లా కేంద్రంలో దళిత యువతులు నళినీ బలవన్మరణం, మాధురిని స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనల్లో నిందితులను తక్షణమే అరెస్టు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ రాజా బాబును డిమాండ్ చేశారు. శుక్రవారం నాగేంద్రరావు కలెక్టర్ రాజా బాబును కలెక్టర్ చాంబర్లో కలిసి మాట్లాడారు. నళినీ బలవన్మరణం, మాధురిని స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనల గురించి కలెక్టర్కు వివరించారు. కలెక్టరేట్ పక్కనే ఉన్న కబాడీ పాలెంకు చెందిన ఎస్సీ మాల యువతి, ఎంటెక్ పోస్టు గ్రాడ్యుయేట్ మైరాల నళినీని బీసీ అగ్ని కుల క్షత్రియ కులానికి చెందిన సింగోతు శ్రీనివాస్ పదేళ్లుగా పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మోసగించాడన్నారు. మాల కులానికి చెందిన నళినీతో వివాహేతర సంబంధం పెట్టుకున్నా ఒప్పుకుంటామని, పెళ్ళి చేసుకుంటే మాత్రం ఒప్పుకోమని శ్రీనివాస్ తల్లితండ్రులు నళినీతో పెళ్ళికి అడ్డు పడ్డారన్నారు.

సింగోతు శ్రీనివాస్ అంటరాని ప్రేమ బలవన్మరణం రూపంలో నళినీ ప్రాణాలను బలి తీసుకుందన్నారు. ఈ ఘటనపై క్రైమ్ నెంబర్ 166/2025 ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిందన్నారు. మృతురాలు నళినీ తన సూసైడ్ నోటులో శ్రీనివాస్ మోసం గురించి, అతని తల్లితండ్రుల అభ్యంతరం గురించి రాసిందన్నారు. అయినా పోలీసులు నిందితుల్ని ఈరోజు వరకు అరెస్టు చేయలేదన్నారు. అలాగే ఒంగోలు పట్టణంలోని నెహ్రూ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న ఎస్సీ మహిళ దార్ల మాధవి, అదే కాలనీలో సురేఖ అనే బిసి మహిళ వద్ద 10 రూపాయల అధిక వడ్డీకి 20 వేల రూపాయలు తీసుకుందన్నారు. ఇళ్ళల్లో పాచి పనులు చేసుకునే మాధవి, మూడు నెలలు వడ్డీ కట్టలేదని సురేఖ, ఆమె అక్క శాంతిలు మాధవిని ఇంటికి వెళ్లి కొట్టి, ఇంట్లోంచి జుట్టు పట్టుకొని ఈడ్చుకుంటూ బయటకు తీసుకొచ్చి, స్తంభానికి కట్టేసి కొట్టారన్నారు. ప్రామిసరీ నోటు రాయించుకున్నారన్నారు. చెవి కమ్మలు దౌర్జన్యంగా తీసుకున్నారన్నారు. మాధవి కేసు గురించి చెప్పేటప్పుడు, కలెక్టర్ రాజాబాబు కలగజేసుకుని, ఈ కేసు గురించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తనకు తెలియజేశారన్నారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ, నళినీ బలవన్మరణం కేసు, మాధవిని స్థంభానికి కట్టేసి కొట్టిన కేసు రెండూ అసాధారణమైన నేరాలని, ఈ రెండు నేరాల్లోనూ, బండ్లమూడి మాదిగలకు ఇచ్చినట్లు అత్యవసర స్పెషల్ రిలీఫ్ ఇప్పించాలని కోరారు. బండ్లమూడి గ్రామానికి జాయింట్ కలెక్టర్ ఇంకా ఆర్డీఓ ను పంపించినట్టే, నళినీ బలవన్మరణం, మాధురిని స్థంభానికి కట్టేసి కొట్టిన ఘటనకు సంబంధించి జాయింట్ కలెక్టర్, ఇంకా ఆర్డీఓలను పంపి నివేదిక తెప్పించాలన్నారు. బాధితులకు తక్షణ రిలీఫ్ మంజూరు చేయాలన్నారు. అనంతరం నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసుతో కూడా నళినీ, మాధవి కేసుల గురించి చర్చించారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు శుక్రవారం ప్రకాశం భవన్ నందు కలిశారు. ఒంగోలు నియోజకవర్గంలో చేయవలసిన పలు అభివృద్ధి పనులపై వారితో జనార్ధన్ చర్చించారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మాజీ సైనికులు నేటి సమాజానికి ఆదర్శప్రాయులు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 12)**

క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధికి మారుపేరుగా ఉన్న మాజీ సైనికులు నేటి సమాజానికి ఆదర్శప్రాయులని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల పింఛన్ తదితర సమస్యల పరిష్కారం కొరకు స్పర్శ కార్యక్రమం శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ నిర్వహించింది. ఢిల్లీ, సికింద్రాబాద్ నుంచి జిల్లాకు వచ్చిన సైనిక సంక్షేమ బోర్డు, సైనిక సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీదారుల నుంచి లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు స్వీకరించారు. కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్న మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి విశేష సేవలందించిన మాజీ సైనికులు జీవించినంత కాలం దేశ సైనికులుగా గుర్తించి, గౌరవించాలని కలెక్టర్ చెప్పారు. దేశానికి సేవ చేయడంలో మాజీ సైనికులు ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. మీ కుటుంబాలు ఆదర్శప్రాయమని, సాహసోపేతమైన కుటుంబాలుగా అభివర్ణించారు. మీ పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి దేశ సైన్యంలోకి విడిచి పెడుతున్నారని ప్రత్యేకంగా అభినందించారు. అలాంటి మాజీ సైనికుల కుటుంబాల బాధ్యత నాపై ఉందన్నారు. జిల్లా సైనికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా నేనుండడం చాలా గర్వంగా ఉందని అభివర్ణించారు. ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా బాపట్ల జిల్లాలో రూ.17 లక్షలను విరాళాలుగా సేకరించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచామన్నారు. మాజీ సైనికులు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశ రక్షణలో మీ అనుభవాలను నేటి యువతీ, యువకులకు వివరిస్తూ వారిలో స్ఫూర్తి నింపాలని సూచించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ ఊరి నుండి ఆర్మీకి చాలామంది వెళ్లారని, భారత సైనికులు అంటే ఆ గ్రామంలో ఎంతో విలువనిస్తారని చెప్పారు. నా స్వగ్రామం అదే కావడం నాకు సంతోషదాయకమన్నారు. మాజీ సైనికుల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్పర్శ కార్యక్రమం ద్వారా మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు పింఛను చేరుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి స్పర్శ అవగాహన, పింఛన్ పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. అమర వీరుల కుటుంబాలపై సైనిక సంక్షేమ బోర్డు ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ, బోర్డు డైరెక్టర్, బ్రిగేడియర్, విశిష్ట సేవ పతకం గ్రహీత వి. వెంకట్ రెడ్డి తెలిపారు. స్పర్శ కార్యక్రమంపై అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాజీ సైనికుల కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తూ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యం ముందుకు వెళు తున్నామని డిల్లీ సైనిక సంక్షేమ బోర్డు ప్రతినిధి శ్రీవాత్సవ స్పష్టం చేశారు. మాజి సైనికుల సంక్షేమ కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నామన్నారు. మాజీ సైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమం అధికారి గుణశీల, సికింద్రాబాద్ బోర్డు నుంచి సుబ్రహ్మణ్యం, ఆర్డీవో పి గ్లోరియా, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ రహీం, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ హనుమంతరావు, పర్యవేక్షకులు ఆనందరావు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### వినుకొండలో ఈనెల 22న మెగా జాబ్ మేళా

### జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 12)**

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మెగా జాబ్ మేళా జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు. 22వ తేదీన జరిగే మెగా జాబ్ మేళాకు టెక్ మహీంద్రా, షణ్ముఖ, టాటా, ఎస్ బి ఐ, యాక్సిస్, కియా లాంటి ప్రముఖ కంపెనీలు 30కి పైగా వస్తున్నాయని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళా ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు సోషల్ మీడియా ద్వారా లింకు పంపడం జరుగుతుందని ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది మెగా జాబ్ మేళా సమాచారాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని, టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు సైతం జాబ్ మేళా సమాచారాన్ని ప్రజలకు తెలియపరచాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా వినుకొండ లో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, ఇప్పటికీ 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న జాబ్ మేళా అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మార్కాపురం జిల్లాతో అభివృద్ధి పరుగులు

### తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 7)**

మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని నాగరాజకుంట గ్రామంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 63 రోజుల పాటు వివిధ పోరాటాలు చేసినా వైసీపీ నేతలు జిల్లాను ఏర్పాటు చేయడం ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను ప్రకటించి కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు యాదవ్, కుందురు కాశిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖ్‌దేవ్ (బూన్), తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మువ్వ కాటంరాజు, కనకం నరసింహారావు, అంకాల రోశయ్య, శ్రీకాంత్ రెడ్డి, గురవయ్య, చిన్న కాశయ్య, కామసాని వెంకట సుబ్బారెడ్డి, అవులూరి పుల్లారెడ్డి, ముక్కాల వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు

### ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు

### రైలులో సుమారు 11.5 కిలోల గంజాయి స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 12)**

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం సిబ్బంది కలసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఎర్నాకుళమ్ ఎక్స్ప్రెస్‌లో పోలీసులు ఒంగోలు నుండి కావలి వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపట్టగా సుమారు 11.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని అనిల్ కలో, శిరోత్ జగత్ అనే ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు శివరామయ్య, సుదర్శన్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 8)**

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి శుక్రవారం మండలంలోని తుమ్మ గుంట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాను ప్రకటించి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పొదిలి పట్టణ అద్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహ్మద్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, రాజు, తానికొండ వెంకట్రావు, తుమ్మగుంట బీరం గోపాల్‌రెడ్డి, మేగడ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల గురించి అవగాహన





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 12)**

మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రాల గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తలమల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసులు, తహసిల్దార్ కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్ని రైతు సేవ కేంద్రాల్లో వరి పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం 17% ఉండాలని, గ్రేడ్, ఏ ధాన్యము ఒక క్వింటల్‌కి రూ.2389లకు కనీస మద్దతు ధర,సాధారణ ధాన్యము రూ.2369లకు ప్రభుత్వం నిర్ణయించడమైందని రైతులు బయట ధర తక్కువగా ఉన్నప్పుడు దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కేంద్రాల ద్వారా మాత్రమే అమ్మకాలు చేసుకొని మంచి ధర పొందాలని ఆయన రైతులను కోరారు. రైతులు దళారుల దగ్గర మోసపోకుండా రైతు సేవ కేంద్రాల్లో అమ్ముకోవాలని, రైతు సేవ కేంద్రం నందు వా ద్వారా ధాన్యము సేకరించి తేదీ, సమయము కూడిన కూపన్ జారీ చేయబడుతుందన్నారు. రైతులు తాము అమ్మవలసిన ధాన్యము వాట్సప్ ద్వారా షెడ్యూలు చేసుకోవచ్చున్నారు. అందుకుగాను రైతు తమ వాట్సాప్ యాప్ ద్వారా 7337359379 నెంబర్ కు హాయ్ అని పంపి షెడ్యూల్ చేసుకోవచ్చున్నారు. అంతేగాక తమ అభిప్రాయాన్ని కూడా తెలియజేయవచ్చని తెలిపారు. తహసీల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు కనీస మద్దతు ధరకు మాత్రమే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని, అంతకు తక్కువకు రైతులు అమ్మకాలు బయట మార్కెట్ లో అమ్మకాలు చేయవద్దని రైతులకు తెలిపారు. అదే విధంగా విక్రయించిన ధాన్యమునకు సంబంధించిన వాటి బరువు, విలువ తదితర వివరాలతో కూడిన రసీదు, ఎఫ్‌టీవోలను కొనుగోలు సమయంలో కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. రసీదు కచ్చితంగా రైతులు తీసుకోవాలని, రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.